



బీజేపీ, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో రూ.వెయ్యికి మించి పింఛన్ ఇవ్వరు: మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట

బీజేపీ, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో వెయ్యి రూపాయలకు మించి పింఛన్ ఇవ్వరని, మన రాష్ట్రంలో రూ.3016 నుండి రూ.4016లకు పెంచి దివ్యాంగుల పింఛను ఇస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ, సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో టీటీసీ భవన్‌లో 233 మంది దివ్యాంగులకు రూ.17 లక్షల ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు దేశంలోనే అత్యధికంగా రూ.4016 పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,05,261 మందికి పింఛన్ అందిస్తున్నామన్నారు. సిద్దిపేటలో భవిత సెంటర్, సైకోవేటర్ పార్క్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జడ్పీ చైర్పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది సీఐటీయూ

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం
నవతెలంగాణ జహీరాబాద్

నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పోరాడేది సీఐటీయూ ఒక్కటే అని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం అన్నారు. శుక్రవారం రాత్రి కార్మికులు సీఐటీయూలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని, అందుకే సి ఐ ఈ ఇండియా ఆటోమోటివ్ లిమిటెడ్ (ముస్కో) పరిశ్రమలో బూచినెల్లి ఉన్న బి ఎం ఎస్ నుండి సీఐటీయూలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఏకగ్రీవంగా సిఐటియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, సందీప్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సంఘం సిఐటియు అని కార్మిక చట్టాలు హక్కుల సాధనకు నిరంతరం సిఐటియు పోరాడుతుందని, సిఐఇ ఇండియా లిమిటెడ్ కార్మికులకు కూడా అన్ని రకాల సహకారాలతో కార్మిక చట్టాలు అవగాహన కలిగిన నాయకత్వం సీఐటీయూ దని, వేతన ఒప్పందాలు సమస్యల పరిష్కారానికి సిఐటియు కృషి చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉంటే ఏదైనా పరిష్కారం అవుతాయని కార్మిక వర్గం తమ హక్కులను సాధించుకోవడానికి వీలుంటుందని అన్నారు. అడ్వైజర్‌గా చుక్క రాములు, గౌరవాధ్యక్షులుగా పి.రాజిరెడ్డి, అధ్యక్షులుగా బీరం మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.మహిపాల్, ఉపాధ్యక్షులుగా మధుకర్, మహబూబ్‌పాషా, ప్రధాన కార్యదర్శిగా సందీప్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా నాగేష్, దేవిదాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా వీర్‌శెట్టి, అనిల్, ట్రెసరర్‌గా బాగేందర్, కమిటీ సభ్యులు రామ్ శెట్టి, అరుణ్ కుమార్, రాజు, శివకృష్ణ, దత్తును ఎన్నుకున్నారు.





సీఐటీయూ ద్వారానే మెరుగైన వేతన ఒప్పందం

నవ తెలంగాణ హత్నూర: మండల పరిధిలోని గుండ్ల మాచనూర్ గ్రామ శివారులో గల ఆర్చి ఫార్మ ల్యాబ్ పరిశ్రమలో సీఐటీయూ జెండాను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేశం మాట్లాడుతూ కార్మికులకు అండగా సీఐటీయూ జెండా ఉంటుందని అన్నారు. కార్మికుల సమస్యలన్నీ సీఐటీయూ ద్వారా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. జిల్లా కార్యదర్శి సాయిలు, నాయకులు శ్రీధర్ గౌడ్, కొండ రెడ్డి, పరిశ్రమ నాయకుడు శ్రీరాములు, తిరుమల కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

శభాష్‌గూడెం బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని శభాష్‌గూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల క్రితం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాగపురి గ్రామంలో ధర్నా నిర్వహిస్తుండగా అక్కడే ఉన్న చేర్యాల ఎంపీపీ జనగామ డిపో మేనేజర్‌కు సమాచారం ఇచ్చారు. రెండు రోజుల లో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. వారం రోజులు గడిచిపోయినప్పటికి బస్సు రాకపోవడంతో శనివారం ఎస్ఎఫ్ఐ చేర్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో జనగామ లో రూట్ ఎంక్వయిరీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగపురి కిరణ్ మాట్లాడుతూ కరోనా కాలం ముందు గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని, కరోనా తర్వాత గ్రామానికి బస్సు రాకపోవడం వల్ల విద్యార్థులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా బస్సు సౌకర్యం కల్పించాలని,లేనియెడల విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాన్ని మరింత చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనిల్,కార్తీక్, భరత్, సాయి, కృష్ణ, భాస్కర్, మధు, బాపురాజ్, అఖిల్, స్వామి తదితరులు పాల్గొన్నారు

కష్టపడి పని చేస్తే విజయం మనదే

నవతెలంగాణ కొండపాక



కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తే విజయం మనదేనని మహారాష్ట్ర వార్ధ బీజేపీ ఎమ్మెల్యే పంకజ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ విజయానికి కార్యకర్తల కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నెరవేర్చని హామీలను ఆయుధంగా ఉపయోగించుకోవాలన్నారు. పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుడుగా పనిచేయాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. బిఆర్ఎస్ పార్టీతో బిజెపికి ఎలాంటి సంబంధాలు లేవని ఎలాంటి పొత్తు కలయిక ఉండదన్నారు. కాంగ్రెస్ వారు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఇలాంటి ప్రచారాలను నమ్మకూడదన్నారు. కెసిఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్లు ఎల్లు రామ్ రెడ్డి,దారం గురువారెడ్డి, సీనియర్ నాయకులు కప్పర ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు నలగామ శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి కుడిక్యల రాములు,జిల్లా అధికార ప్రతినిధి పూదూరి నందన్ గౌడ్, కొండపాక మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసిన మహారాష్ట్ర ఎమ్మెల్యే అంకిరెడ్డి పల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి మహారాష్ట్ర వార్ధా ఎంపీ పంకజ్ రాజేష్ పూలమాలలు వేశారు. ఆరే కులస్తులతో కొద్దిసేపు మాట్లాడారు.

పల్లెల్లో నిరంతర వైద్య సేవలు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
నవ తెలంగాణ - పటాన్ చెరు

గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పిహెచ్సి సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం..రుద్రారం, భానూర్, లక్డారం గ్రామాలలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి తలపెట్టిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టారని తెలిపారు. ప్రధానంగా పల్లె దవఖానాలు, బస్తీ దవాఖానాలు, పి హెచ్ సి లతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సైతం కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఆధునిక వైద్య చికిత్సలతో పాటు ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్ష కేంద్రాలు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పల్లెలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం నిర్వహించడంతోపాటు లక్షల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన హరితహారం కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటారు.లక్డారం గ్రామంలో 12 మంది లబ్దిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఆయా గ్రామాల సర్పంచులు సుధీర్ రెడ్డి, సువర్ణ మాణిక్ రెడ్డి,, ఎంపీటీసీ రాజు నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు
నవ తెలంగాణ - అమీన్ పూర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో బస్తి దవాఖానాలు, సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ కాలనీ, సాయిరాం కాలనీలలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పి హెచ్ సి సబ్ సెంటర్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం చక్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ. అమీన్పూర్ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో మూడు బస్తి దవాఖానాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నూతన సబ్ సెంటర్ల నిర్మాణం పూర్తయితే మున్సిపల్ ప్రజలందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం మణికంఠ హెూమ్స్ లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వృక్ష సంపదను పెంచడంలో జిల్లా మొదటి స్థానం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
నవ తెలంగాణ పుల్కల్

వృక్ష సంపదను పెంచడంలో సంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శనివారం పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు వద్ద దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పలు రకాల చెట్లను నాటారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జెడ్పి చైర్పర్సన్ మంజు శ్రీ జైపాల్‌రెడ్డి, పుల్కల్ ఎంపీపీ చైతన్య విజయ్ భాస్కర్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ 100 సంవత్సరాల్లో జరగని వృక్ష సంపద కేవలం 9 సంవత్సరాల కాలంలో సంగారెడ్డి జిల్లాలో తొమ్మిది లక్షల 36వేల మొక్కలను ఇప్పటికే నాటడం జరిగిందన్నారు పర్యావరణ పరిరక్షణకు ఈ చెట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు కావున ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటి పర్యావరణాన్ని పెంచాలన్నారు చెట్లు పెంచడం వల్ల అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు అంతేకాకుండా ప్రజలకు స్వచ్ఛమైన గాలి వాన నీరు అందడంతోపాటు ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఈ చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు అనంతరం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతి పెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రాజెక్టును చూసేందుకు దూర ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వస్తూ పోతుంటారన్నారు దూర ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులకు ఇక్కడ చెట్లు పెంచడం ద్వారా పర్యటక కేంద్రంగా సింగూరు ప్రాజెక్టును అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు పర్యావరణ పరిరక్షణకు ఈ చెట్లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు కావున అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పెంచి పోషించాలన్నారు గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఉంటే అట్టి భూములలో పలు రకాల చెట్లను నాటి పర్యావరణాన్ని పెంచి పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి పుల్కల్ ఎంపీపీ చైతన్య విజయభాస్కర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ ఉపాధ్యక్షులు బస్వాపూర్ విష్ణయ్య సింగూరు గ్రామ సర్పంచ్ రాజా గౌడ్ రాయపాడు గ్రామ అధ్యక్షులు రాజు ఆయా శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



రైతు సంఘం శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ- కొండాపూర్



కొండాపూర్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 3, 4వ తేదీలలో నిర్వహించనున్న రైతు శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజ్ కోరారు. రైతు శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కోనాపూర్ గ్రామంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ 'నేటికీ అత్యధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశవ్యాప్తంగా నేడు వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నది. రైతుకు సేద్యం భారంగా మారింది దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాత తమ ప్రాణాలను కోల్పోతున్నారు. వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు పూర్తిగా తగ్గించింది. ఎరువులు విత్తనాలు వ్యవసాయ పెట్టుబడుల ఖర్చు పెరిగి రైతుల దేశ వ్యాప్తంగా 3.50 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు. రైతన్న రక్షించండి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని రైతు సంఘం ఉద్యమాలు చాలా నిర్వహించింది. రైతు సంఘం సంగారెడ్డి జిల్లా సింగూర్ గంగకత్వ నారింజ నల్లవాగు కాలువలు జిల్లాలో చెరువులు కుంటలు బాగు చేయాలని పెండింగ్లో ఉన్న లిఫ్టులు పూర్తి చేయాలని ఆందోళన నిర్వహించింది. చెరుకు, వరి, పత్తి, మొక్కజొన్న, అల్లం, ఆలు కూరగాయల పంటలకు పండ్ల తోటలో గిట్టుబాటు ధరలు కావాలని మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని ఉద్యమాలు చేసింది' అని తెలిపారు. నిరంతరం రైతాంగ సమస్యలపై పోరాడుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా శిక్షణ తరగతులు సెప్టెంబర్ మూడు నాలుగు తేదీలలో కొండాపూర్ మండలంలో జరుగుతున్నాయని, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కే.రాజయ్య మండల నాయకులు బాబురావు, రైతులు గోపాల్,ఎల్లయ్య, వెంకటేశం,శ్రీశైలం, బందేయ,రత్నయ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న ప్రభుత్వం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల స్వామి
నవ తెలంగాణ మిరు దొడ్డి



ఆశా కార్యకర్తలతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతనం ఆశా కార్యకర్తలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరుదొడ్డి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు గత ఆరు నెలలుగా పిఆర్సి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే పిఆర్సి ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశలకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఆశా కార్యకర్తలతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు అంజయ్య, ఆశా కార్యకర్తలు. బలమని, కవిత జ్యోతి మల్లవ తదితరులు పాల్గొన్నారు.

దేశాయి బీడీ కంపెనీ కురుకురేలు బంద్ చేయాలి

సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి
నవతెలంగాణ- నిజాంపేట

దేశాయి బీడీ కంపెనీ కురుకురేలను బంద్ చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి తెలిపారు. 'దాదాపు 60 సంవత్సరాల నుండి దేశాయి బీడీ కంపెనీ మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో నడిపిస్తున్నారు. ఈ కంపెనీలో 3500 మంది బీడీ కార్మికులు బీడీలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు' అని తెలిపారు. నిజాంపేట మండల కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు బీడీలు చేస్తూ కంటిమీద కునుకులేకుండా కుటుంబాలను పోషించుకుంటున్న బీడీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంపెనీలు 1000 బీడీకి 9 రూపాయల చొప్పున కటింగ్ చేస్తున్నారని, గంప చాటు గుల్ల చాటు పేరుతో కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. కురుకురేలు, స్వీట్ బాక్సులు, గులాబ్ జాములను కంపెనీ టేకేదారులకు అమ్ముతున్నారని, టేకేదారులు బీడీలు చేస్తున్న మహిళలకు అమ్ముతున్నారని తెలిపారు. ఒకవేళ బీడీ కార్మికురాలు వాటిని తీసుకోకుంటే కక్షగట్టి ఎక్కువ బీడీలను కటింగ్ చేస్తున్నారని తెలిపారు. బీడీ కార్మికులను దేశాయి కంపెనీ నిలువునా దోపిడీ చేస్తోందన్నారు. కురుకురేలను దేసాయి బీడీ కంపెనీ బంద్ చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం దేశాయ్ బీడీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ నీలం బాబు తదితరులు పాల్గొన్నారు.





పనికి తగ్గ వేతనం చెల్లించాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ దండు సుజాతకు వినతి పత్రం అందజేశారు. స్థానిక విలేకరుల సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కౌకూరి బాలమణి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఫిక్స్ డు వేతనం రూ.18 వేలు అమలు చేయాలని కోరారు.32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, టీబీ,లెప్రసి,కంటి వెలుగు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వెంటనే వాలంటీర్లను ఏర్పాటు చేయాలని.ఆశాలకు సంబంధంలేని అదనపు పనులను రద్దు చేసి జాబ్ చాట్ ఎర్పాటు చేయాలన్నారు. ఆరు నెలలు పెండింగ్లో ఉన్న పిఆర్సి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. లక్ష్మి, కౌసల్య, రజిత, కనకలక్ష్మి, రేణుక, రాజేశ్వరి, స్వప్న, మాదవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అందమైన చేతిరాత.. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారుబాట


నవ తెలంగాణ మిరు దొడ్డి



అందమైన చేతిరాత విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని జాతీయ చేతిరాత నిపుణుడు ఎజాజ్ హైమద్ అన్నారు. కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదవాలని సూచించారు. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతిరాత నిపుణులు ఎజాజ్ అహ్మద్ విద్యార్థులకు చేతిరాత పై అవగాహన కల్పించారు. చేతిరాత అందంగా రాసేలా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అందమైన చేతిరాత అందరికీ సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో రాయడం, చదవడం ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు చేతిరాత ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థుల్లో మానసికంగా విశ్వాసాన్ని పెంచడానికి చేతిరాత ఉపయోగపడుతుందని అన్నారు. చక్కటి రాత నేర్చుకోవడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు తాతల సహకారంతో ఉచితంగా హ్యాండ్ రైటింగ్ బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ బాలరాజు, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో పాల్గొన్న 178 మంది విద్యార్థులకు సిద్దిపేట లయన్స్ క్లబ్ సహకారంతో బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు ఏ.నాగభూషణం తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు నోటు బుక్కులు,స్టీలు గ్లాసులు,స్కెచ్ పెన్నులను శనివారం అందజేయడం జరిగిందన్నారు.ప్రత్యేక సహకారం అందించిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు,ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ ను ఉపాధ్యాయ బృందం అభినందించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిఆర్ పి నవీన్ పలువురున్నారు.

నాటిన మొక్కలను సంరక్షించండి

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని అన్ని వార్డుల్లో విరివిగా మొక్కలు నాటి వాటికి నీళ్లు పోసి సంరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.శనివారం పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 5 వ వార్డ్ పరిధిలో "తెలంగాణకు హరితహారం" అన్న కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. 8 వ వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు లొంక లచ్చయ్య ఏఈ యాదగిరి,మెప్మా సీవో రేణుక,వర్క్ ఇన్స్పెక్టర్ బుస ప్రవీణ్ కుమార్,ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, శేఖర్ మొక్కలు నాటారు.

ఆర్టీసీ బస్సు అమ్మ ఒడిలో సుఖ ప్రసవం

నవతెలంగాణ జహీరాబాద్

పురిటి నొప్పులతో బస్సులు ఎక్కిన మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చిందని ఆర్టీసీ డీఎం సూర్యనారాయణ తెలిపారు. శుక్రవారం రాత్రి జహీరాబాద్ డిపోకు చెందిన బస్సు బీదర్ వెళ్తుండగా... జహీరాబాద్ బస్ స్టేషన్‌లో ఝరాసంగం మండలం పొట్పల్లి గ్రామానికి చెందిన జరీనా బేగం నిండు గర్భవతి బీదర్ హాస్పిటల్ వెళ్లడానికి బస్ ఎక్కారు. జహీరాబాద్ దాటగానే ఆమెకు పురిటి రావడంతో గమనించిన డ్రైవర్ ఆనందం, కండక్టర్ కరుణాకర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి మార్గమధ్యంలో గల బంగ్లా మీర్జాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినారు. డ్యూటీ నర్స్ సుధారాణి ని బస్సు వద్దకు తీసుకుని వచ్చేలోపు బస్సులోనే రాత్రి 11.05 గంటలకు మహిళ పండంటి మగ బిడ్డ కు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ ఇరువురు క్షేమంగా ఉన్నారు. తోటి ప్రయాణికులు సైతం సకాలంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి హాస్పిటల్‌కు చేర్చిన డ్రైవర్ కండక్టర్‌లను ప్రశంసించారు. మానవతా దృక్పథంతో స్పందించిన కండక్టర్ డ్రైవర్లను డీఎం సూర్యనారాయణ అభినందించారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తే ప్రజలకు అన్ని విధాలా సహకారం ఉంటుందని తెలిపారు.

గురుకులంలో 28న స్పాట్ అడ్మిషన్స్

నవ తెలంగాణ కొండపాక

ఉండబాక మండలం దుద్దెడ లో గల కొండపాక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంపీసీ గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 28న స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి. శశిధర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పదవ తరగతి మెమో, కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఈనెల 28న దుద్దెడ గురుకుల కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాంట్రా కార్మికులను పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన నూనెలు సబ్బులు బూట్లు పనిముట్లను తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చౌదరి మనీష్, రవి కృష్ణ శీను నగేష్, బాలరాజ్, అమృత్ రావ్ పాపయ్య కిషోర్ రుక్కమ్మ లక్ష్మీ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

దళితులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

నవ తెలంగాణ- గజ్వేల్

దళితుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలపై తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యాన్ని విడనాడాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. హైద్రాబాద్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న జాతీయ దళిత సమ్మిట్ లో శంకర్ మాట్లాడారు. తెలంగాణ లో భూసంస్కరణలు,భూ పంపిణీ పథకాలు అమలు కావడం లేదన్నారు. ఎస్సీ,ఎస్టి బిసి మైనార్టిలను పోలీస్ లాకప్ డెత్ లకు పాల్పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకుల విద్యాలయాల్లో కనీస వసతులు కరవయ్యాన్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

నవతెలంగాణ జగదేవపూర్

పోతరాజులు అంటే తెలియనివారు లేరు. శివసత్తుల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు కానీ చిన్న పిల్లలమైన మేము కూడా శివసత్తుల రూపములో శివమెత్తగాలం,పోతరాజుల రూపంలో వీరంగం చేయగలం అంటూ నిరూపించారు. జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బోనాల ఊరేగించారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్త సమావేశం బిజెపి మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరప్రదేశ్ మొహాలి ఎమ్మెల్యే శశాంక్ త్రివేది హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయ్పాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కోకన్వీనర్ వేణు గోపాల్ రావు పాల్గొన్నారు.

సమస్యల సాధనలో పీఆర్టీయూ ముందజ

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ మండలంలో పిఆర్టియు 2023 వ సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తిగుల్ల లింగం గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.ఆర్.టి.యు. పత్రిక సంపాదక సభ్యులు ఊడెం జయపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏ శశిధర శర్మ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి.రామకృష్టారెడ్డి , కే. హనుమంత రెడ్డి, పి శివశంకర్ హాజరయ్యారు. మాడల్ స్కూల్, కెజిబివి, బాయ్స్ గర్ల్స్ హబ్, యు.పి.యస్. ముత్రాజ్‌పల్లి, ఉ ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ బాయ్స్‌లో సభ్యత్వం నమోదు చేశారు.

పోచమ్మగుడి నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ రాయపోల్

కుల మతాలకతీతంగా ఒకరి సాంప్రదాయాలు, ఆచారాలను మరొకరు గౌరవిస్తూ కలిసిమెలిసి ఉండే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంటుందని రాయపోల్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ పర్వేజ్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో పోచమ్మ గుడికి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మంతూర్ గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి మాజీ సర్పంచ్ మహమ్మద్ అలీమోద్దీన్ జ్ఞాపకార్థం లక్ష రూపాయల విరాళం అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ సమియుద్దిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వమాత మదర్ థెరిసాకు నివాళి

నవ తెలంగాణ కొమురవెల్లి



కొమురవెల్లి మండల కేంద్రంలో నోబెల్ శాంతి పురస్కారం గ్రహీత, భారత రత్న మదర్ థెరిసా జయంతి నిర్వహించారు. మదర్ థెరిసాను స్మరించుకున్నారు. ఏర్పుల మహేష్, ఉప సర్పంచ్ కొండ శ్రీధర్, సార్ల సురేష్, ఉప్పల వంశీ కృష్ణ, సనాది కరుణాకర్, కడెం కరుణాకర్, చల్లా శేఖర్ రెడ్డి, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి బాఆర్ఎస్ నేతల సన్మానం

నవతెలంగాణ -దుబ్బాక



మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని దుబ్బాక బీఆర్ఎస్ సీనియర్ నేతలు బండి రాజు, పండరి రాజా లక్ష్మణరావు శనివారం పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎం కేసీఆర్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త ప్రభాకర్ రెడ్డిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ ప్రభాకర్ రెడ్డి కి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీని శాలువా కప్పి సన్మానించారు.వచ్చే ఎన్నికల్లో ఎంపీ ప్రభాకర్ రెడ్డిని దుబ్బాక ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

6న మెజిస్టీరియల్ ఎంక్వయిరీ

- రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా జైల్లో విచారణ ఖైదీ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 11 గంటలకు మేజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ నిర్వహించనున్నట్లు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్, సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖైదీ(నం.1968) తెల్ల బాను చందర్, తండ్రి తెల్ల ఏసు, వయస్సు 24 సంవత్సరాలు, వృత్తి అసిస్టెంట్ డాన్స్ మాస్టర్ తేదీ.14.02.2022న సంగారెడ్డి జిల్లా జైల్లో ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు తెలిపారు. తెల్ల భానుచందర్ మరణించిన ఘటనపై సెప్టెంబర్ 6న ఉదయం 11 గంటలకు సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఎంక్వయిరీ ఉంటుందని పేర్కొన్నారు. సంఘటనకు సంబంధించిన వాస్తవాలు తెలిసినవారు, ప్రత్యక్ష సాక్షులు, రక్త సంబంధీకులు ఎవరైనా నిర్ణీత తేదీ సమయంలో విచారణ అధికారి ఎదుట హాజరై తమ వాంగ్మూలాన్ని ఇవ్వాలని కోరారు.

రెండో విడత గొర్ల పంపిణీ



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఉమ్మడి జిల్లా డైరెక్టర్ భూమయ్య మాట్లాడుతూ గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం గొర్ల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. హత్నూర గ్రామానికి 12 యూనిట్లు మంజూరు కాగా లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. గొల్ల కురుమలు గొర్రెల పోషణతో ఆర్థికంగా ఎదిగి దినదిన అభివృద్ధి చెందాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సిలు,సర్పంచ్ విరస్వామిగౌడ్, ఎంపీడీవో శారదా దేవి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ సువర్ణ, పశువైదాధికారిణి, సంధ్యారాణి, పండుగ రవి కుమార్, సభ్యులు నర్సింలు, బాలరాజు, నాగరాజు,శ్రీశైలం, మల్లేశం, కుమార్, సావిత్రి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం












నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో మనల్ని భాగస్వాములు చేసిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం అందోల్ గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, అందులో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంపద, కాలుష్య నివారణకు మొక్కలు నాటడమే ముఖ్యమన్నారు. మొక్కలు నాటడమే కాదు దాని పర్యవేక్షణ కూడా ఎంతో ముఖ్యమన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ అలవాటుగా చేసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో గురుకుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని, చిన్నతనం నుంచే మొక్కలు నాటే అలవాటును చేసినట్లయితే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రజలు అందరూ ఇంటి పరిసరాలలో కచ్చితంగా మొక్కలు నాటి పెంచాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అనంతరం పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులు తమను అవుట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగులుగా గుర్తించేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు వినతి చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, ప్రిన్సిపల్ రత్నరాజు, వైస్ ప్రిన్సిపల్ అజ్మత్ బేగం, అధ్యాపకులు సతీష్,మాధవి, మున్సిపల్ కౌన్సిలర్లు భవాని నాగరత్నం గౌడ్, దుర్గేష్, పుల్కల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎం. విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం, సంతోష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

ప్రతి ఒక్కరూ హరితహారంలో భాగస్వాములు కావాలని బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. శనివారం దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కుడి కుంట సమీపంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి గారి అనిల్ కుమార్ రెడ్డి,కమిషనర్ సంగారెడ్డి , మేనేజర్ నిర్మలా రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు వి.చంద్రా రెడ్డి మాట్లాడుతూ... ఒకే రోజు కోటి మొక్కలు నాటే మహత్తరమైన కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని విస్తరించేలా చూడాలన్నారు. సీఎం కేసీఆర్ ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని హరిత తెలంగాణ'గా మార్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, వి.హనుమంత్ రెడ్డి(బొల్లారం మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు), మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి , కౌన్సిలర్లు గోపాలమ్మ , చంద్రయ్య , అధికారులు, నాయకులు నర్సింహ, రాజు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కంది

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని మైనారిటీ స్కూల్లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ లక్ష్మీయంపిడిఓ విశ్వప్రసాద్, జెడ్పిటిసి కొండల్ రెడ్డి, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, హత్మ కమిటీ చైర్మన్ క్రిష్ణ గౌడ్,గ్రామ సర్పంచ్ విమల వీరేశం, స్కూల్ ప్రిన్సిపాల్ ఉషశ్రీ, ఎంపిటిసి నందాకిషోర్,జంగయ్య,ఆనందరావు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మునిపల్లి

కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మునిపల్లి మండలం బుదేరా గ్రామంలో మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జెడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, విజయ్ కుమార్, మండల పంచాయతి అధికారి అంజనీ దేవి, స్థానిక సర్పంచ్ గౌరమ్మ , కళాశాల ప్రిన్సిపల్ అరీపా తెహసిన్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని బూసరెడ్డిపల్లి స్థానిక సర్పంచ్ మంతూరి స్వప్న పంచాయతీ కార్యదర్శి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కోటి మొక్కల మహా యజ్ఞం కార్యక్రమాన్ని శనివారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బి జగదీశ్వర్ పాల్గొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 750 మొక్కలు నాటించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో మహా యజ్ఞం కార్యక్రమంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో మొక్కలు నాటి జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓం ప్రకాష్ పాటిల్, పరమేశ్వర్ పాటిల్, ఎంపీ ఓ లక్ష్మయ్య, ఏపీవో రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ధన్ రాజ్ దితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని నస్తీపూర్ గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఈఓ స్వప్న హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరివిగా చెట్లను పెంచే కార్యక్రమం చేపడుతుందని అందులో భాగంగానే అనేక రకాలైనటువంటి చెట్లు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వావిలాల నర్సింలు, ఎంపీడీవో శారదా దేవి, ఏపీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ ఎల్లయ్య,ఉపాధి ఈసి ప్రమోద్, కార్యదర్శి శ్రీనివాస్, ఫీడ్ అసిస్టెంట్ సాయిలు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కిషోర్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో అందరూ భాగస్వాములై దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు విజ్ఞప్తి చేశారు. శనివారం రంజోల్‌లో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటిన అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ నక్షత్ర పార్కులో నాటిన మొక్కలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది. మొక్కలు పెంచడం ద్వారా మంచి ఆక్సిజన్ లభిస్తుంది వర్షాలు ఎప్పటికప్పుడు కురుస్తాయని అని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యెద్ మొహిఉద్దిన్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్,సీనియర్ నాయకులు వైద్యనాథ్, ముత్యాల చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఇజ్రాయేల్ బాబీ,సత్యం ముదిరాజ్, రంగా అరుణ్,ప్రభు, పాండు, జాకీర్, ఉపేందర్,పాండు ముదిరాజ్, జావీద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మీర్జాపూర్(బి), మామిడిగి, మల్గి, హుసేల్లి, బసంత్‌పూర్ గ్రామాలలో సర్పంచులు అధికారులు మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, డిఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గాయత్రి , నాగభూషణం, గౌసొద్దీన్, సర్పంచులు మారుతి యాదవ్, నిర్మల జగన్నాథ్ రెడ్డి, శ్యామల సంజీవ్,చంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు జగనాథ్‌రెడ్డి పాల్గొన్నారు

నవతెలంగాణ-జిన్నారం

మొక్కల పెంపకం ఓ యజ్ఞంలా సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ జిన్నారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో రాములు బృందంతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమం కన్నుల పండుగ సాగుతుంటే ఆనందంగా ఉందన్నారు. హరితహారం కార్యక్రమం సస్యశ్యామలమైన భారతావానికి మణిహారంగా నిలుస్తుంది అన్నారు. తెలంగాణలో పచ్చదనం పెరిగిందని సీఎం కేసీఆర్ గారి ఆకాంక్షల మేరకు భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నాగరాణి, జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల తారక్, డాక్టర్ నిహారిక, లెక్చరర్లు ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ నరేష్, ఉపాధ్యాయులు ఎంపీఓ రాజ్ కుమార్, ఐకెపి నరేందర్, బిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, జిన్నారం ఉప సర్పంచ్ నీలం సంజీవ, జిన్నారం వార్డు సభ్యులు గోకర్ శ్రీధర్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు బ్రహ్మేంద్ర గౌడ్, మంద పవన్,విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ పతాకాలను చేతబడి భారతదేశ ఆకారంలో నిలబడి జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విద్యార్థులు హుషారుగా నిర్వహించారు.

నవతెలంగాణ- కొండాపూర్

మండల పరిధిలోని గంగారంలో సర్పంచ్ నర్సింలు శనివారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ కాంతయ్య, ఉప్ప సర్పంచ్ మైబు హుస్సేన్, పంచాయితీ కార్యదర్శి మంజుల, వార్డు మెంబర్ ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, సీఏ ప్రవీణ్ కుమార్, ఉపాధి కూలీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

28న మున్సిపల్ కార్మికుల చలో కలెక్టరేట్



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వారాంతపు సెలవులు, ఈఎస్ఐ, పీఎఫ్ సమస్య పరిష్కారం, యూనిఫామ్ తదితర సమస్యలను పరిష్కారం చేయాలి. పర్మనెంట్, రూ.21 వేల వేతనాలకై 28న చలో కలెక్టరేట్ చేపట్టడం జరుగుతుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. శనివారం అనేక లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్న అధికారులు, ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను ఎందుకు పట్టించుకోకడం లేదని , తక్షణమే అధికారులు స్పందించి పరిష్కారం సమస్యలను సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు, ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం మర్చిపోవడం సరైనది కాదని, తెలంగాణాలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదన్న కేసీఆర్ గారు కాంట్రాక్టు వ్యవస్థలో ఉన్న మున్సిపల్ కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన 21 వేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలన్నారు, జహీరాబాద్ వారాంతపు సెలవులు అమలు కావడం లేదని, ఈఎస్ఐ పిఎఫ్ సమస్యలు ఉన్నాయని, సబ్బులు నూనెలు ఇవ్వటం లేదని యూనిఫామ్ లేదని తదితర అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను కూడా అధికారులు,ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఏంటాని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని అన్నారు. 9వ రోజు ధర్నాలో మహిపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పున్నెమ్మ యశోదమ్మ చంటి శేఖర్ తుకారం, విట్టల్, సంజీవ్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆకులు తింటూ నిరసన తెలిపిన ఏఎన్ఎంలు



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా ఏఎన్ఎంలు శనివారం ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారని అన్నారు. రాత పరీక్ష అంటే కొత్తగా వచ్చిన విద్యార్థులతో వీరి పోటీ పడడమే, దీనివల్ల వీరికి నష్టం జరుగుతుంది. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నది అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధృతంగా ముందుకు వెళుతుందని, ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మాధవి, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ జానకి, స్వరూపం తదితరులు పాల్గొన్నారు.

నమ్ముకున్న కార్యకర్తల కోసం కచ్చితంగా ఎమ్మెల్యే బరిలో ఉంటా



నవతెలంగాణ- సదాశివపేట

ఈ సారి సంగారెడ్డి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ గౌరవ శ్రీ పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ముదిరాజ్ తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం కోసం శనివారం సదాశివపేట పట్టణంలోని మద్దికుంట రోడ్డులోని పిఎంఆర్ హై వే గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి దాదాపుగా 2500మంది అభిమానులు హాజరు కావడం జరిగింది. అలాగే అనుకోని అతిథి గా ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గారు హాజరై మాట్లాడుతూ ఈ సారి సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న బహుజనుల బిడ్డలారా మీకు అన్ని విధాలుగా అండగా ఉన్నటువంటి పులిమామిడి రాజన్న గారిని అత్యంత మెజారిటీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపాలని పిలుపునివ్వడంతో పాటు కెసిఆర్ అనే వ్యక్తి ముదిరాజ్లకు ఒక్క టికెట్ కేటాయించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్యంటూ రాజు గారు %దీక్ష్మూ% పార్టీకి ఎంతో సేవా చేయడం జరిగిందని అలాగే మీరందరు కలిసి రాజన్న గారికి సపోర్ట్ చేసి ఇండిపెండెంట్ నిలబెట్టుకేనైన సరే వెనంటి ఉంది గెలిపించుకోవాలని తెలపడం జరిగింది. అలాగే ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పులిమామిడి రాజన్న గారు మాట్లాడుతూ ఈ రోజు కొందరు పులిమామిడి రాజు అనే వ్యక్తి అమ్ముడుపోయాడని సోషల్ మీడియాలో ప్రచారం చేయటం పూర్తిగా అవాస్తవం అని నేను ముదిరాజ్ బిడ్డనని అమ్ముడుపోయే తత్వం తన జాతి రక్తంలోనే ఉండదని నన్ను నమ్ముకున్న కార్యాకర్తల కోసం ఆ హనుమంతుని సాక్షిగా చెప్తున్నానని ఈ సారి కచ్చితంగా ఎమ్మెల్యే బరిలో ఉండబోతున్నాని మనల్ని గుర్తించి ఏ పార్టీ టికెట్ ఇచ్చిన లేదంటే ఇండిపెండెంట్ గా నిలబడి ఐనా సరే బరిలో ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సారి ఎలాగైనా ఏ పార్టీ గుర్తించి టికెట్ ఇచ్చిన మీ వెనంటి ఉండీ మిమ్మల్ని భారీ మెజారిటీతో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని కార్యకర్తలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ %యిుఎ% రాష్ట్ర నాయకులు %ఎతీ%.వినోద్ కుమార్ గారు, ముదిరాజ్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ గారు, నాలుగు మండలాల కన్వీనర్ లు, మరియు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన %దీజ వాజ వా ఉజ% మైనారిటీ వర్గాలకి చెందిన దాదాపు 2500 నాయకులు ప్రజలు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలోని మిన్పూర్ గ్రామానికి చెందిన సుమారు 60 మంది ఆయా పార్టీల నాయకులు శనివారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పలు రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు గతంలో పాలించిన పాలకులు చేయలేని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రూపురేఖలే మార్చేసిన ఘనత తమ కెసిఆర్ కె దక్కిందన్నారు దేశంలో ఎక్కడి లేనివిధంగా అనేక రకాల సంక్షేమ పథకాలు రైతుబంధు రైతు బీమా రుణ మాఫీ రైతులకు 24 గంటల పాటు మెరుగైన ఉచిత విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు కావున తమ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీ నాయకులు తమ పార్టీలో చేరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లాగా పనిచే సి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పటాన్చెరువు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పార్టీ పరిశీలనలో పోచుగారి శ్రవణ్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

పటాన్చెరువు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పార్టీ పరిశీలనలో పోచుగారి శ్రవణ్ రెడ్డి ఉనట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో సుమారు కొన్ని సంవత్సరాల నుండి పార్టీలో క్రియాశీల సభ్యత్వం తో పాటు వివిధ పదవులు చేస్తూ అహర్నిశలు తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం విస్తృత స్థాయిలో అహర్నిశలు కష్టపడుతూ ప్రస్తుతం గుమ్మడిదల మండల తెలుగు యువత అధ్యక్షునిగా సేవలందిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సీనియర్ కార్యకర్తగా గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గుమ్మడిదల మండలం నుండి పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వ్యవసాయ రైతు కుటుంబం గల నేపథ్యం దృష్టిలో పెట్టుకొని తన పేరును పరిశీలన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఆనందం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తూ అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూన్న వ్యక్తి పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను గుర్తించి తనకు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు

విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం



నవతెలంగాణ- కొండాపూర్

విద్యారంగ పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ పిలుపునిచ్చారు. విద్యా రంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం మండల కేంద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు సంగారెడ్డిలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వాణి,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అర్చన,దివ్యశ్రీ, ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ అధ్యక్షులు,కార్యదర్శి ఎస్ఎఫ్ఐ నాయకులు సమీరా,అనుష,అక్షయ, శ్యామల,శ్వేత, అరవింద,తరుణ్,నితిన్ నాగేష్ ,కృష్ణవేణి మహేశ్వరి,నిఖిత, సుప్రియ,మహేక్ సమీరా,సింధు,స్పందన ఉన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి



నవతెలంగాణ-జిన్నారం

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఇప్పటివరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన జిన్నారంలో విలేకరులతో మాట్లాడుతూ ఓటు కోసం మీ గ్రామాలలో ఉండే బూతు లెవెల్ ఆఫీసర్స్ దగ్గరికి వెళ్లి మీ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవడనికిగాను సదరు అధికారులు సంప్రదించాలన్నారు. ఓటు హక్కు కోసం దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 31 వరకు ఉందన్నారు.

పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గం టిక్కెట్టు కోరుతూ బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్‌రెడ్డి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి విధేయుడిగా క్షేత్ర స్థాయిలో పార్టీని బలపరుస్తూ, పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తనను ఆశీర్వదించి పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని, యువకుడిగా, ఉత్సాహవంతుడిగా, పేదల పక్షపాతిగా ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డి గారి బాలసుబ్రమణ్య రెడ్డి,ఖాజీపల్లి ఎంపిటిసి ఆకుల భార్గవ్,బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, సత్తిబాబు ,పెద్ద వెంకటయ్య,రాధాకృష్ణ, భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నందు, చంద్రశేఖర్ గౌడ్, రఫీ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల వినూత్న ధర్నా



నవతెలంగాణ-మునిపల్లి

ఆశా వర్కర్లకు వెంటనే రూ.18 వేల పారితోషికం చెల్లించాలని మునిపల్లి మండల ఆశా వర్కర్ల సంఘం డిమాండ్ చేసింది. ఆశ వర్కర్ల సంఘం మునిపల్లి మండల శాఖ అధ్యక్షురాలు సంగీత ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. ఆయా గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో పూజారి మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ గ్రామానికి చెందిన పురోహితుడు జ్యోషి కాశీనాథ్ శర్మ(48) శనివారం తెల్లవారుజాముమున మూడు గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆయన ఇంటికి చేరుకుని శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, పుల్కల్ మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ఆత్మ కమిటీ మండల అధ్యక్షులు యాదగిరి రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి సహకార సంఘం డైరెక్టర్ మహేష్ బాబు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మొహమ్మద్ అబిక్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు కలిసి ఆయన అంతిమ దేహానికి పూలమా లలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన అంత్యక్రియలు పుల్కల్లో నిర్వహించారు

పులిమామిడి రాజును కలిసిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ- సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించిన సందర్భంగా ముదిరాజ్ మహా సభల జిల్లా అధ్యక్షులు, సదాశివపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ పులి మామిడి రాజు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.

వేదవిద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ- ఝరాసంగం: మండల కేంద్రంలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో వేదాలను అభ్యసిస్తున్న విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలతో పాటు విద్యాసా మాగ్రిని అందజేసినట్లు ఆశ్ర మం పిఠాధిపతి సిద్దేశ్వర నంద స్వామి పేర్కొన్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆశ్రమంలో రుద్రాభిషేకము, సహస్రబిల్వార్చన, మహా నైవేద్యం మహా మంగళ హారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహణ



నవతెలంగాణ-నార్సింగి : మండల కేంద్రంలోని నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఓటరు నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ బీ.సునీత మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు కార్డు కోసం దరఖాస్తు ఫామ్ 6 ద్వారా చేసుకోవాలని, కార్డు ఉన్నవారు కార్డులో ఏమైనా తప్పులు ఉంటే ఫామ్ 8 ద్వారా దరఖాస్తు చేసుకుని సరిదిద్దు కోవాలని తెలిపారు. తమ వద్ద ఓటర్ల నూతన జాబిత ఉందని పాత ఓటర్లు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో చూసుకుని, ఒక వేళ పేర్లు తీసివేయబడితే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ఓటరు నమోదు శిబిరం ఈ ఆదివారం కూడా జరుగుతుందని, అనంతరం సెప్టెంబర్ 2, 3 తేదీలలో రెండు రోజులు నిర్వహించనున్నారని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు కార్యక్రమంలో సునీతతో పాటు అంగన్వాడి టీచర్లు సౌమ్యా, మహేశ్వరి, బాలమని, నాగరాణి, సంతోష రాణి, శివ లీలలు పాల్గొన్నారు.


103 సంవత్సరాల సూర్యకాంతమ్మను సన్మానించిన ఎంపీటీసీ కుటుంబం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ టాకీస్ ఓనర్ సూర్యకాంతమ్మ 103 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం చేగుంట ఎంపీటీసీ అయితే వెంకటలక్ష్మి రఘురాం, వారి కుటుంబ సభ్యులు చంద్రమౌళి విజయలక్ష్మి ఆమెను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సూర్యకాంతమ్మ మాట్లాడుతూ తనను ఇంతగా అభిమానిస్తున్న చేగుంట ప్రజలకు తన ఆశీస్సులు తెలియజేస్తున్నానని, ఇప్పటివరకు తాను ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా మంచిగా జీవించడం ఆ భగవంతుని కృప అని అన్నారు. 103 సంవత్సరాలలో ఇప్పటివరకు బీపీ, షుగర్లు ఎటువంటివి లేవని, ఆరోగ్యంగా ఇంటి పనిచేసుకుంటున్నానని తెలిపారు. చేగుంట ప్రజలు అందరూ బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అయిత చంద్రమౌళి, విజయలక్ష్మి, ఎంపీటీసీ అయిత వెంకట్ లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ రఘురాములు ,మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి, సుశీల రామలింగం, దివాకర్, చేతన్, కార్తీక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.


నార్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో శనివారం 8వ వార్డులో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ అమర సేనా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామాలలో సిసి రోడ్ల కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు చంద్రారెడ్డి, రామచంద్రం, మధు కృష్ణారెడ్డి సుధాకర్ పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

దేవయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



నవ తెలంగాణ-టేక్మాల్

దళిత బంధువు రాదని ఈ నెల 23వ తేదీన కేసీఆర్ సభకు వెళుతున్న ఆర్టీసీ బస్సుకు అడ్డంగా పడుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సాలోజ్ పల్లి గ్రామానికి చెందిన బెగర దేవయ్య కుటుంబాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ సందర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయనకు భరోసా ఇచ్చారు. త్వరగా కోలుకొని పూర్వస్థితికి రావాలని, రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు మజహార్, మల్లారెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు


అభ్యాస ఇంటర్నేషనల్ స్కూల్లో స్కిట్ కాంపిటేషన్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర స్థాయి స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సర్టిఫికేట్‌కై నిర్వహించిన స్కిట్ కాంపిటేషన్‌లో తూప్రాన్ అభ్యాస ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ముందున్నారు. ఈ కాంపిటేషన్‌లో హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి స్కిట్‌లను ప్రదర్శించారు. అసోసియేషన్ ఆఫ్ ఐసిఎస్‌సి, ఐఎస్‌సి స్కూల్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజియన్ హైదరాబాద్ జోనల్ కల్చరల్ క్యాంపేయన్‌లో భాగంగా నిర్వహించిన స్కిట్ కాంపిటేషన్‌లో ఇందులో జూనియర్ క్యాటగిరిలో మొదటి స్థానం అరబిందక్ష ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్, రెండవ స్థానం అభ్యాస రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ తూప్రాన్, మూడవ స్థానం కల్పా స్కూల్ హైదరాబాద్‌లు నిలిచారు. అలాగే సీనియర్ క్యాటగిరిలో మొదటి స్థానం అభ్యాస రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ తూప్రాన్, రెండవ స్థానం శ్రీఅరబిందో స్కూల్ హైదరాబాద్, మూడవ స్థానం జాన్సన్ గ్రామర్ మల్లాపూర్ హైదరాబద్‌లు నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతి స్కిట్ ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసే విధంగా ఆకర్షించాయి. ఈ కాంపిటేషన్‌కు గెస్ట్ ఆఫ్ ఆనర్‌లుగా డాక్టర్ సాయి ఆచార్య, అకవింద్ కృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అభ్యాస స్కూల్ ప్రతినిధులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని తహసిల్దార్‌కు వినతి



నవ తెలంగాణ-చిన్న శంకంపేట.

మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు వేతనాలు పెంచాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ దేవమ్మ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా ఆశాలకు పారితోషికం పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతాలలో 18 సంవత్సరాల నుండి ఆశ వర్కర్స్ గా పనిచేస్తున్నామని తెలిపారు. కరోనా మహమ్మరి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ప్రభుత్వం నిర్వహించిన ట్రైనింగులు, రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ వంటి పనులను చేస్తున్నామని అన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ తదితర జబ్బులు గుర్తిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు సకాలంలో అందజేస్తున్నామని వ్యాధులకు సంబంధించిన తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు, ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఆశాల వేతనాలు 9750 రూపాయల నుండి 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. 2021లో ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే ఆశా వర్కర్స్ కు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్పన, జ్యోతి, స్రవంతి, రేణుక, యాదమ్మ, సంతోష, నాగమణి, ఊర్మిళ, బుజ్జి, కవిత, అనిషా పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన



నవ తెలంగాణ-చేగుంట

హెల్మెట్ లేని ప్రయాణం నేరం, మద్యం సేవించి వాహనం నడపరాదని, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేగుంట హెడ్ కానిస్టేబుల్ సత్యం పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజలకు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పని చేస్తున్న కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఎక్కువయ్యారని, అలాగే బీహార్, ఒరిస్సా ప్రాంతాల నుంచి వచ్చి కంపెనీలలో పనిచేసే కార్మికులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు, ఓటిపి ఎవరితో పంచుకోరాదని, రోజురోజుకు సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, మీకు లక్కీ డ్రా లో మీరు ఎంపిక అయ్యారని, ఇంత డబ్బు వస్తుందని, మీరు కొంత వెచ్చిస్తే సరిపోతుందని ఫోన్ కాల్స్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఉద్యోగాల పేరిట మోసం, బ్యాంకు వివరాల కోసం ఆధార్, ఓటిపి నెంబర్లతో ఘరానా మోసాలకు పాల్పడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో మీ వ్యక్తిగత వివరాలు ఎవరికి చెప్పవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకన్న, విట్టల్ ,హెూమ్ గార్డ్ రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చల్మెడలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శనివారం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని మనిషి దృఢంగా ఉంటాడన్నారు ఈ పోటీలలో పాల్గొనే జట్లు నేపాల్ వెళ్లి ఆడడం కూడా జరిగిందన్నారు. మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, రామాయంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు నీలం తిరుపతి, మిరుదొడ్డి బాబు, నిజాంపేట ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు జాలపోచయ్య, తాడెం శ్రీకాంత్, జిపి స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హరిత తెలంగాణగా మార్చడమే కేసీఆర్ లక్ష్యం















నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో గ్రామగ్రామన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్‌లు సూచించారు. శనివారం మండలంలోని కూచారం గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత తెలంగాణగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. గత 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.93 కోట్ల మొక్కలను నాటినట్టు ఆయన తెలిపారు. గత 2014 సంవత్సరం నుంచి చేపట్టిన మొక్కల పెంపకం చేపట్టడంతోనే ఎక్కడా లేని విధంగా వర్షాలు కూడా తెలంగాణాలోనే కురుస్తున్నాయని తెలిపారు. అందుకే సమతుల్యత పాటిస్తేనే రాష్ట్రంలో పర్యావరణం పూర్తిగా బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, నాయకులు పురం రవిందర్‌ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్‌రాజు),మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, నాయకులు దాసరి నరేస్‌ముదిరాజ్, వంగాల రమేష్‌గౌడ్, మంగ్యానాయక్, ఎంపీవో లక్ష్మి నర్సింలు, ఏపీవో ఆదినారాయణ, ఏఈ పీఆర్ మధు, ఇరిగేషన్ ఏఈ అనురాధ, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతితో పాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న సీఎం

మున్సిపల్ చైర్మన్ బొంది రాఘువెందర్‌గౌడ్

దేశంలోనే ఏరాష్ట్రంలో కూడా చేపట్టనన్ని ప్రజా సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనని అందులో బాగంగానే హరిత హారం కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కోటి వృక్షోత్సవంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా చేపట్టనన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని దాంట్లో భాగంగానే రాష్ట్రంలో పచ్చదనం తక్కువగా ఉందని హరితహారం కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని రక్షించాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు. హరిత హారంలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మోహన్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

పర్యావరణ పరిరక్షణతో పాటు వాయు కాలుష్యంను అరికట్టడానికి ప్రతి ఒక్కరు మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి సూచించారు. శనివారం జడ్‌పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్ఏఐ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏఐ అడ్మిన్ నందిని, సీఎస్ఆర్ హెడ్ కెవిన్ లారెన్స్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, ఎంపీవో లక్ష్మినర్సింలు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, కార్యదర్శి నందిని, వార్డు సభ్యులు అంజనేయులు, భవాని, పెంటమ్మ, శ్రీనివాస్, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నాగమణి, మల్లేష్, నాయకులు సత్యనారాయణ, నర్సింలు, స్వామి, మహెష్, ఆనంద్, నర్సయ్య, నరెందర్‌తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

మెదక్ అడిషనల్ కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-కొల్చారం

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని మెదక్ అడిషనల్ కలెక్టర్ రమేష్, డిఆర్డీవో శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మండలంలోని వరిగుంతం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ రమేష్, డిఆర్డీవో శ్రీనివాసులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే విద్యార్థులు, గ్రామస్తులు గ్రామంలో మొక్కలు నాటడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ గతంలో అధికారుల అంచనాలకు మించి గ్రామంలో మొక్కలు నాటడం పట్ల గ్రామానికి జిల్లాస్థాయి అవార్డు దక్కిందని గుర్తు చేస్తూ, ఈ ఎడాది కూడా జిల్లాస్థాయి అవార్డు దక్కేవిధంగా గ్రామస్తులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎపివో మహిపాల్ రెడ్డి, ఎంపివో కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్

ప్రతి సంవత్సరం కోటి మొక్కలు మండలంలో నాటాలని మండల అభివృద్ధి అధికారి భారతి అన్నారు. శనివారం టేక్మాల్‌లో మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీలో ఐబి భవనంలో స్థానిక గ్రామ సర్పంచ్ సుప్రజా భాస్కర్ ఎంపీపీ చింతా స్వప్న రవి ప్రజాప్రతినిధులు అధికారులలో కలిసి 1000 మొక్కలను నాటి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా స్వప్న రవి, గ్రామ సర్పంచ్ సుప్రజా భాస్కర్,ఎంపిడిఓ భారతిలు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో 7500,మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుప్రజా భాస్కర్ ఎంపీటీసీ నిమ్మ వాణి రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మహజర్, సూపరింటెండెంట్ విష్ణు, ఎంపీవో రియాజ్ దీన్, ఎపీవో పౌలు, గ్రామ పంచాయతీ ఈవో కమల ఇజియస్ టిటి లక్ష్మయ్య, అంగన్వాడి టిచర్ నరసమ్మ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్, నాయకులు చింతా రవి దుర్గయ్య, బాలకృష్ణ, సిబ్బంది, రాములు,పెంటయ్య, మోగులయ్య, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో శనివారం ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో 750 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఎంపీఓ విగ్నేశ్వర్ ఏపీవో రాజులు, సర్పంచి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డిలు చర్లపల్లి గ్రామ పరిసరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల ఒడ్డున గోనె మైసమ్మ చెరువు గట్టు పైన మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. నేటి మొక్కలే మంచి ఆక్సిజన్ వెదజల్లే వృక్షాలుగా మారతాయన్నారు.

నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి చేరవేసి, ప్రజలను, రైతులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం బృందావన కాలనీలో పల్లె ప్రకృతి వనంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ వజ్రోత్సవంలో భాగంగా శనివారం కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ ఐత వెంకటలక్ష్మిలతో కలిసి ప్రారంభించి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని, మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని పారదోలవచ్చన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు వేసినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సంద్రుగు రవి, ఉప సర్పంచ్ సురేఖ ఎల్లేష్, రాజేష్, పంచాయతీ సిబ్బంది లింగం, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలో ఎంపీడీఓ జగదీశ్వర చారీ ఆధ్వర్యంలో పలు చోట్ల మొక్కలు నాటారు. పాపన్నపేట ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో, జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. స్థానిక సర్పంచ్ గురుమూర్తి, ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,కో ఆప్షన్ మెంబర్ గౌస్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు







నవ తెలంగాణ-నర్సాపూర్

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన. దళిత, గిరిజన డిక్లరేషన్ భారీ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దళితులు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారన్నారు. ఈ డిక్లరేషన్ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గె ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సురేష్ నాయక్, అశోక్ గౌడు, నరేష్, దేవ్ సింగ్, దళిత గిరిజనులు ఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

చేవెళ్లలో జరిగే కాంగ్రెస్ సభకు వెల్దుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది శనివారం మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తెలంగాణ గడ్డపై జెండా ఎగరడం తధ్యమన్నారు. గతంలో కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలే విజయానికి నాంది పలుకుతాయన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ హయాంలో జరిగిన పనుల గురించి ప్రజలకు తెలియజేస్తానన్నారు. కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా ప్రజల సమస్యలను తీరుస్తామన్నారు

నవతెలంగాణ-కొల్చారం

చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ భారీ బహిరంగ సభకు శనివారం కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లబోయిన మల్లేశం మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను మద్యం మత్తులో ముంచి యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా మద్యానికి బానిసలను చేసిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గేష్, నర్సింహులు, శ్రీనివాస్, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వీక్లీ పరేడ్‌తో ఫిజికల్ ఫిట్నెస్

పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంభించాలి

జిల్లా అదనపు ఎస్పీ మహేందర్




నవతెలంగాణ-మెదక్

వీక్లీ పరేడ్‌తో ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా ఎస్పి పి.రోహిణి ప్రియదర్శిని ఐపిఎస్ ఆదేశానుసారం నూతన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జిల్లాలోని సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, హెూంగార్డ్ సిబ్బందికి ఆర్మ్ డ్రిల్, ఫుట్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్‌తో పాటు, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యమని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. ఫిట్నెస్‌ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమున్నా పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని, పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని మెదక్ జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేశారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు, విధి నిర్వహణలోని సమస్యలు, ఆరోగ్య సమస్యలున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. రెగ్యులర్‌గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ఫణీంద్ర, వర్టికల్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ అచ్యుత రావు, ఆర్ఐ నాగేశ్వర్ రావ్, ఆర్ఎస్ఐలు నరేష్, శ్రీ.మహిపాల్, సుభాష్, జిల్లా సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల పింఛన్ పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాశాఖ, సమగ్ర శిక్షణ, ఏఎల్ఐఎంసిఓ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 182 మంది దివ్యాంగులకు రూ.12.90 లక్షలు విలువచేసే 256 పరికరాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యతనిస్తూ పింఛన్‌ను రూ.4,016 పెంచుతూ ఇటీవల మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో దివ్యాంగులకు అందజేసినట్లు చెప్పారు. దివ్యాంగులు సదరం క్యాంపులకు వెళ్లి సర్టిఫికెట్ పొంది ఉండాలని, 45 శాతం అంగవైకల్యం ఉన్నవారికి పెన్షన్ మంజూరు అవుతుందని తెలిపారు. గతంలో సంగారెడ్డి వెళ్లి సర్టిఫికెట్ పొందే వారిని ప్రస్తుతం మెదక్‌లోనే ఈ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సర్టిఫికెట్ పొంది ఉన్నవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, వారికి త్వరలోనే ఫించన్‌లు మంజూరవుతాయన్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ , ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయడం పట్ల రామాయంపేటకు చెందిన రాజన్ దివ్యాంగులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ నీల కంఠం, సిడబ్ల్యూ ఎస్ఎన్ అధికారి సతీష్, ఏఎల్ఐఎంసిఓ ప్రతినిధులు సునీత, కైలాష్, ప్రధానోపాధ్యాయులు అంజగౌడ్ మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ రాగి అశోక్ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి

జిల్లా కలెక్టర్ రాజార్షి షా



నవ తెలంగాణ-నర్సాపూర్

మొక్కలు నాటడమే కాదు ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. శనివారం స్వాతంత్ర భారత వజ్రోత్సవంలో కోటి మొక్కల వృక్షార్చనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో గల జల హనుమాన్ ఆవరణలో కలెక్టర్ రాజార్షి షా అదనపు కలెక్టర్ రమేష్‌తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. జల హనుమాన్ ఆలయంలో 750 మొక్కలను నాటారని, జిల్లావ్యాప్తంగా ఐదు లొకేషన్లలో 4.40 లక్షల మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో 700 చొప్పున మొక్కలు నాటాలని ఆయన అధికారులకు సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ,ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటి వాటిని పూర్తిగా రక్షించినప్పుడే నిజమైన హరితహారం అని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23న జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ నర్సాపూర్ మీదుగా వెళుతున్న సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాంటేషన్ చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ఓటర్ నమోదు సదస్సును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని. ఇదివరకు ఓటర్ లిస్టు కలిగిన వారు ఏవైనా పేరు, ఫోటోలు తప్పులుంటే సరి చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం జల హనుమాను ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద చింతకుంట పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓటర్ నమోదు కార్యక్రమం సక్రమంగా జరగకపోవడంతో బీఎల్ఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సర్పంచ్ శివ కుమార్‌కు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్ర మంలో డిఆర్డిఓ శ్రీనివాస్ డీఎఫ్ఓ రవి ప్రసాద్, తహసీల్దార్ కమలాద్రి, ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, గ్రామ సర్పంచ్ శివకుమార్, ఏపీఓ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ కడారి నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వల్లే గజ్వేల్ అభివృద్ధి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీచేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని కామారెడ్డి నుంచి కాకుండా గజ్వేల్ నుంచే కేసీఆర్ పోటీలో ఉండాలని ఆయన లేని గజ్వేల్‌ను ఊహించుకోలేమని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ గత యాభై సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే జరిగిందన్నారు. ఆయన లేని గజ్వేల్ నియోజక వర్గాన్ని ఊహించలేమని కామారెడ్డి నుంచి కాకుండా గజ్వేల్ నుంచే పోటీలో ఉండాలని జీవిత కాలం కూడా ఇక్కడి నుండే పోటీచేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్‌ను విడిచి వెల్లడానికి తూప్రాన్ ప్రజలు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. తూప్రాన్ అభివృద్ధికి ఇప్పటికే 30 కోట్లు ఇవ్వగా తిరిగి మెదక్ సభలో మరో 25 కోట్లను కేటాయించారన్నారు. మున్సిపల్ అభివృద్ధికి ఇంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కమీషనర్ మోహన్‌లు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 5వ మహాసభను జయప్రదం చేయాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

సెప్టెంబర్ 4, 5 జరిగే ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 5వ మహాసభను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ విద్యార్థులను కోరారు. పట్టణ కేంద్రంలోని సాయి ఐటిఐ కాలేజీలో సభ్యత్వం కార్యక్రమం చేపట్టారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సమస్యపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది ఎస్ఎఫ్ఐ సంఘం మాత్రమేనన్నారు. మహాసభకు విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చి, విద్యారంగ సమస్యలపై పట్టణంలో జరిగే జిల్లా మహాసభ జయప్రదం చేయాలని కోరారు. సాయి ఐటిఐ కళాశాల నూతన అధ్యక్షులుగా రాకేష్, కార్యదర్శిగా దినేష్, కమిటీ సభ్యులుగా అనిల్, ఉమేష్, రమేష్, మహేష్, రాజు, రాకేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండపాక

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొండపాక తహసీల్దార్ చల్లా శ్రీనివాస్‌కు శనివారం మీసేవ నిర్వాహకులు వినతిపత్రం అందజేశారు. మీసేవ కమిషన్లు పెంచాలని, ధరణికి సంబంధించిన సర్వీసులు అన్నీ మీ సేవ లాగిన్‌లోనే ఉండాలని, ప్రతి మీసేవ యాజమాని కుటుంబానికి హెల్త్ కార్డు ప్రతి సంవత్సరం మీసేవ రెన్యువల్ ఫీజు రద్దు చేయాలని, స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని మీసేవ నిర్వాహకులు కోరారు. మీసేవ నిర్వాహకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మీసేవ సెంటర్లకు ఉచిత విద్యుత్ ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు మారబోయిన అనిల్, ఏలూరి నరేష్ రెడ్డి, కుమార్, గజాబింకర్ శ్యామ్లాల్, కాటా రమేష్ తదితరులు ఉన్నారు.

కోటి వృక్షార్చనతో మానవాళికి మేలు

- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



వృక్షాలను అధికంగా పెంచడం వల్ల వర్షాలు సకాలంలో కురిసి ప్రజలకు, రైతులకు మేలు జరుగుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీలో, మండల పరిధిలోని శ్రీగిరిపల్లి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారత వజ్రోత్సవాల ముగింపులో భాగంగా కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టారన్నారు. ఒక్కరోజే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 5 వేల మొక్కలు, మండల పరిధిలోని శ్రీగిరి పల్లిలో వెయ్యి మొక్కలు నాటడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. గతంలో కరువు కాటకాలు వచ్చి వర్షాలు కురిసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం గత తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో హరితహారాన్ని విజయవంతంగా రెండు దఫాలు పూర్తిచేశామన్నారు. ప్రస్తుతం కోటి వృక్షాలను పెంచే కార్యాన్ని తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మకమిటి చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ జకీయోద్దీన్, అధికారులు అడిషనల్ డీఆర్డీఏ కౌసల్య దేవి,మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, ఎంపిడిఓ మచ్చేందర్, ఎంపిఓ, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్ ఖాన్, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, నాయకులు కనకయ్య, కిషన్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, రమేష్ గౌడ్, వెంకట్, కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన సీఐ, తహసీల్దార్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మద్దూరు, రేబర్తి, వంగపల్లి, గ్రామాలలో పోలింగ్ బూతులను చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ అనంతరెడ్డిలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఉన్న పోలింగ్ బూతుల వసతుల సౌకర్యాలపై పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, ఏఎస్ఐ జగదీష్, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు టై బెల్టుల అందజేత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వంగ రామయ్య పల్లి సర్పంచ్ వంగ విజయ లక్ష్మి విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. విద్యార్థులకు తమ వంతు సహకారంగా రూ.6000 విలువ చేసే టై బెల్టులను బహుకరించారు. మీర్జాపూర్ సర్పంచ్ తరాల లత మహేందర్, ప్రధానోపాధ్యాయులు శంకర్, పాఠశాల చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్త్ చెకప్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల్ స్వస్థయ కార్యక్రమంలో భాగంగా శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఫకీర్, ఉప సర్పంచ్ చాంద్ బి, డాక్టర్ సలీం, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి, ఉపాధ్యాయుడు రమేష్, వార్డు మెంబర్ అక్బర్, ఏఎన్ఎం అనూష, ఫార్మసిస్ట్ శారద పాల్గొన్నారు.

మథర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-బెజ్జంకి



నిరుపేదలకు మథర్ థెరిస్సా చేసిన సేవలు చిరస్మరణీయమని లయన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. శనివారం మథర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని శాలువా కప్పి సన్మానించారు.

గాగిల్లాపూర్‌లో బొడ్రాయికి జలాభిషేకం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే బొడ్రాయి పండుగను పురస్కరించుకొని నూతన బొడ్రాయిని ఏర్పాటు చేసేందుకు దేశ గురువు తీసుకొని రావడంతో బొడ్రాయికి గ్రామస్తులు డప్పు చప్పులతో ఊరేగింపు చేసి జలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ప్రయాణికులకు సాంబార్ రైస్ పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

ఇరుకుల రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు సాంబార్ రైస్ పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, కులమతాలకతీతంగా పేదలకు సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్ పాల్గొన్నారు.

హరితహారం తెలంగాణకు మణిహారం

- మండలానికి ఐదువేల మొక్కలు నాటాలి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్











నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం, తెలంగాణ 'హరితహారం' నేడు దేశానికి ఒక రోల్ మాడల్ అని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కొనియాడారు. శనివారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్టపై ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ రూపొందించిన హరితహరం దేశంలో మరెక్కడా లేదన్నారు. అడవుల్లో ఉండే కోతులు తిరిగి పోవడానికి, కానరాకుండా పోతున్న వానలు వాపస్ రావడానికే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. అత్యంత పకడ్బందీగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అంతా భాగస్వాములమై విజయవంతం చేయాలని కోరారు. ప్రతి మండలానికి 5000 మొక్కలు నాటాలన్నారు .అనంతరం హుస్నాబాద్ పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య స్టీల్ బ్యాంకును ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ స్టీల్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. ప్రజలు తమ వద్ద నిరుపయోగంగా ఉన్న చెప్పులు, దుస్తులు ఇతర వస్తువులు హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆర్ఆర్ఆర్ సెంటర్లో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, పట్టణ అధ్యక్షుడు అన్వర్ , కౌన్సిలర్లు బోజు రమాదేవి , పేరుక భాగ్యరెడ్డి, బొజ్జ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

హరితహారంలో ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచులు జనార్దన్ రెడ్డి, బద్దిపడగ లలిత కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం లో భాగంగా ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు వారు తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ ఏఎస్ఐ జిల్లా జగదీష్ పరశురాం, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు మాధవ్ జాదవ్, వెంకటేశ్వర్లు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శనివారం మండలంలోని జిల్లాల గడ్డ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మొక్కలను నాటారు. తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర భారత వజ్రోత్సవంలో భాగంగా చేపట్టిన కోటిమొక్కల వృక్షార్చన కార్యక్రమం విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఎంపీడీవో కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగునూరు

హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని ఎంపీపీ జాప అరుణా దేవి అన్నారు. శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. మైసంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతందున్నారు. ఈ కార్యక్రమాల్లో ఇన్చార్జి ఎంపీడీవో వేణుగోపాల్, అయాగ్రామాలు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది వివిధ గ్రామాల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

స్వచ్ఛమైన గాలి, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు సూచించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదిక అవరణలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మండల వ్యవసాయాదికారి డా. టి.నాగేందర్ రెడ్డి, ఎంపీవో రాజలింగంతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహిత మర్కుక్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచుల ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, గంగాపూర్- యూసుఫ్ ఖాన్ పల్లి ఉపసర్పంచ్ జగదీశ్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణు, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, ఈజీఎస్ ఈసీ రాజు, టీఏ స్వామి, జగన్, మర్కుక్ పంచాయతీ కార్యదర్శి మౌన, సిసి రమేష్, అంగన్ వాడీ టీచర్లు శ్రీలత, అరుణమ్మ, సిఏలు కావ్య, కవిత, స్వాతి, మౌనిక, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

నవతెలంగాణ-కొండపాక

ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని తిప్పారం శివారులో గల మల్లన్న సాగర్ కట్ట సమీపంలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, డిఆర్డిఏ ఏపిడి కౌసల్య దేవి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిప్పారం రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల భూమిని మల్లన్న సాగర్ కట్ట వెనకాల హరితహారం చెట్ల పెంపకం కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. పార్కును మల్లన్నసాగర్ సందర్శకులకు వీక్షించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డి , ఐ కే పి ఏపిఎం శ్రీనివాస్, గ్రామీణ ఉపాధి పథకం ఈసీ సుధాకర్, టిఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ వీర రాజు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

- సెప్టెంబర్ 2న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి
- జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్

నవతెలంగాణ-చేర్యాల

ఎలాంటి జాప్యం లేకుండ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో శనివారం జేఏసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల అభీష్టాన్ని గుర్తించి, రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చక ముందే ఈ ప్రాంతం పట్ల ఎలాంటి వివక్ష, నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మెదక్ పర్యటన సందర్భంగా మెదక్, సంగారెడ్డి జిల్లాలకు కూతవేటు దూరంలో ఉన్న రామాయంపేట్, పటాన్ చేరు ప్రాంతాలను డివిజన్‌గా ప్రకటించారని, రెవెన్యూ డివిజన్ కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉండి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాలను ఎందుకు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించడం లేదో తెలపాలన్నారు. డివిజన్ ఏర్పాటు చేయాలని సెప్టెంబర్ 2న విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా డివిజన్‌గా ప్రకటించకుంటే సెప్టెంబర్ 5న నుంచి చేర్యాల పాత బస్టాండ్ వద్ద నిరవధిక రిలే నిరాహార దీక్షలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష జేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, ఆది శ్రీనివాస్, అందె అశోక్, కొమ్ము నర్సింగ రావు, ఉడుముల భాస్కర్ రెడ్డి, దాసరి కళావతి, తాడెం ప్రశాంత్, గద్దల మహేందర్, బుట్టి భిక్షపతి, మిట్టపల్లి నారాయణ రెడ్డి, కురారం బాలనర్సయ్య, పబ్బోజు రాములు చారి, గూడ రాజిరెడ్డి, కొంగరి వెంకట్ మావో, బిజ్జ రాము, ఆలేటి యాదగిరి, రామడుగు బాల్ రాజు, ఈరి భూమయ్య, బండకింది అరుణ్ కుమార్, అత్తిని శారద, బోయిని మల్లేశం, పోతుగంటి ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలి

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీకి ఎమ్మెల్యే శంకుస్థాపన
- కాంగ్రెస్ హయాంలో విద్యుత్, నీళ్లు లేక రైతుల ఆత్మహత్యలు



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పరిపాలన హయాంలో సరైన విద్యుత్, నీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. సీఎం కేసీఆర్ ముందస్తు ఆలోచనతో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అనంతరం మిని స్టేడియం నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి కేజీవీబీ విద్యాలయంలో విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత, సర్పంచ్ మంజుల, ఎఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడలు విజయవంతం చేయాలి

- హుస్నాబాద్ ఎంఈఓ దేశి రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు విజయవంతం చేయాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి కోరారు. శనివారం హుస్నాబాద్ మండల వనరుల కేంద్రంలో పీడీ, పీఈటిలతో ఎంఈఓ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల స్థాయిలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు సెప్టెంబర్ 1, 2 తేదీలలో జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. అన్ని ఉన్నత పాఠశాలల నుంచి అండర్-17, అండర్-14 స్థాయిలో ఆటల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాల కోసం సెక్రటరీ శ్రీనివాస్ (9440339486), పీడీ సత్యనారాయణరెడ్డి (9848369883)లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు, పీఈటిలు, సిఆర్పి స్వామి, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని పాతూర్ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. శనివారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటు పడిదని గుర్తుచేశారు. సిఎం కేసీఆర్ సారధ్యంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు,రైతు భీమా పథకాలను ప్రవేశ పెట్టి రైతు బాంధవుడుగా నిలిచారన్నారు. పల్లెలు, పట్నాలు,తండాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాయన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగు నిండాయని, వృద్దులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇలా అందరి బతుకులు బాగుపడ్డాయన్నారు. ప్రజల సంక్షేమం, పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేస్తున్నారని, ప్రభుత్వం సంక్షేమ ఫలాలు ప్రతి గడప గడపకు నేరుగా అందుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు సీనియర్ నాయకుడు, టీపీసీసీ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులు కలిముద్దీన్ అహ్మద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గాంధీభవన్‌లో శుక్రవారం దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. గత 35 సంవత్సరాల పాటు విద్యార్థి దశ నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ, పార్టీ కొరకు సేవ చేస్తున్నానని, పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని తెలిపారు. ఈసారి సిద్దిపేట నియోజకవర్గం నుంచి సీనియర్ మైనార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- హుస్నాబాద్ ఏసీపి సతీష్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేశిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజబహదూర్, షీటీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌హెచ్ఆర్‌సి మండల అధ్యక్షునిగా కృష్ణా రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మండల జాతీయ మానవ హక్కుల కమిటీ అధ్యక్షులుగా బొడుగం కృష్ణ రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఎన్‌హెచ్ఆర్‌సి సంస్థ అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం చేస్తుందని, లీగల్ ప్రొసీజర్‌తో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించడానికి నిస్వార్థంగా పని చేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన బొడుగం కృష్ణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌హెచ్ఆర్‌సి సంస్థలో సభ్యునిగా పేద ప్రజల పక్షాన ముందుండి సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నాలపురం జలంధర్ పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: ఎలక్షన్ కమీషన్ ఆదేశానుశారం రెవెన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షణలో హుస్నాబాద్‌లో ఓటర్ నమోదు కొరకు ప్రతి బుత్ లెవల్ అధికారులు ఫామ్ 6 ఓటరు నమోదు, ఫామ్ 8తో గతములో ఓటరుగా నమోదు అయి ఏమైన సవరణల దరఖాస్తుల స్వీకరణ శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌర స్తా, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు. 18 సంత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని రెవెన్యూ డివిజన్ అధికారి బెన్ శలోం తెలిపారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-మర్కుక్

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగా ఆగష్టు, 26 , 27, సెప్టెంబరు 2 , 3,2023 ప్రత్యేక క్యాంపేయిన్ తేదీల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవెల్ అధికారి అందుబాటులో ఉంటారని మర్కుక్ ఆర్ఐ నర్సింలు తెలిపారు. శనివారం మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామం సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు కు నూతన ఓటరు లీస్టును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ, అక్టోబరు 1, 2023 నాటికి 18సంవత్సరాలు నిండబోయేవారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని వివరించారు. అంగన్‌వాడీ టీచర్, గ్రామస్థులు, తదితరులున్నారు.

సిద్దిపేట 5 నవతెలంగాణ ఆదివారం 27 ఆగస్టు 2023

కాస్లాపూర్‌ను రామాయంపేట డివిజన్‌లో కలపాలి



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను జప్తి శివనూర్ సర్పంచ్ షరీఫ్ షేక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాజర్షి షాకు నార్సింగి మండలంలోని కాస్లాపూర్ గ్రామం రెవెన్యూ పరంగా చిన్న శంకరంపేటలో కొనసాగుతుందని, దానిని రెవెన్యూ పరంగా నార్సింగి మండలంలో విలీనం చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో షరీఫ్‌తో పాటు జప్తి శివనూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య, కాస్లాపూర్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గణేష్, చందు, రవిలు పాల్గొన్నారు

సిబ్బందితో వెట్టి చాకిరీ చేపిస్తున్న సర్పంచ్

సొంత పనులకు బానిసలుగా వాడుకుంటున్న వైనం

చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామ పనులకు కాకుండా సొంత పనులకు సర్పంచ్ వాడుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శనివారం కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి సంబంధించి గ్రామపంచాయతీ సిబ్బంది చేత కట్టేలు మోయించడం చేయిస్తున్నారని ఆరోపించారు. సదరు గ్రామపంచాయతీ కాంట్రాక్టర్ ఈ పనులన్నీ ప్రత్యేక కూలీలతో చేయించుకోవాలి కానీ, గ్రామానికి సంబంధించిన సిబ్బందితో ఇలాంటి పనులు చేయించడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.. సదరు సర్పంచ్‌పై కలెక్టర్ దృష్టి సారించి, చట్టపరంగా చర్యలు తీసుకుని, పదవి నుంచి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆయిల్ ఫాం సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రైతులు ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకమని ఆయిల్ ఫాం సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి నర్సయ్య సూచించారు. శనివారం తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయిల్ ఫాం సాగుపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ మండలానికి 500 ఎకరాలలో ఆయిల్ ఫాం సాగుకై ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్టు తెలిపారు. ఇందుకు లివింగ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనితో ఆయిల్ ఫాం మొక్కల పంపిణీ చేయడానికి, పంట బైబ్యాక్‌కు ఒప్పందం కుదిరినట్టు తెలిపారు. రైతులు ఆయిల్ ఫాం సాగుతో ఆర్థిక అభివృద్ధికి ఎంతో లాభదాయకమని ఆయన రైతులకు సూచించారు. ఆయిల్ ఫాం మొక్కలు మరియు డ్రిప్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఉన్నట్టు ఆయన తెలిపారు.నాయిల్ ఫాం సాగుతో పాటు మొదట 4 సంవత్సరాలు అంతర్ పంటల ద్వార కూడా ఆదాయం పొదవచ్చని ఆయన తెలిపారు. ఆయిల్ పాం సాగుకు రైతులు ముందుకు వచ్చి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏడీఏ సంధ్యారాణి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ జి సురేందర్‌రెడ్డి, రాజుపంతులు, నాయకులు రాజిరెడ్డి, గ్రామ రైతు బందు అధ్యక్షులు కృష్ణ, బొంది సత్తాగౌడ్, ఏవో గంగమల్లు, ఏఈవోలు సంతోష్, సిందులతో పాటు లివింగ్ ఫుడ్స్, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు



మైత్రి హిల్ కాలనీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

మైత్రి హిల్ కాలనీ వాసుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపాలిటీలోని మైత్రి హిల్ కాలనీ వాసుల కోరిక మేరకు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను తప్పనిసరిగా పరిస్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు యాదయ్య గౌడ్, రత్నం కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముదిరాజుల సమస్యలపై సీఎం కేసీఆర్ స్పందించాలి

- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు నారాయణ



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజు కులస్తుల సమస్యలపై సీఎం కేసీఆర్ వెంటనే స్పందించాలని, ముదిరాజులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ముదిరాజు మహాసభ పోలిట్ బ్యూరో సభ్యులు బి.నారాయణ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన జోగిపేటలో విలేకరులతో మాట్లాడారు. 1920 సంవత్సరంలో కృష్ణ స్వామి ముదిరాజ్ ముదిరాజ్ సంఘాన్ని స్థాపించారని ఆయన అన్నారు. అప్పటినుంచి నేటి వరకు సామాజిక ఆర్థిక రాజకీయపరంగా ముదిరాజులు ఎదగలేకపోతున్నారన్నారు. తెలంగాణ సాధనలో 65 మంది ముదిరాజులు ప్రాణాలు కోల్పోయారన్నారు. రాజకీయంగా కూడా ప్రాధాన్యత కల్పించలేకపోతున్నారన్నారు. ముదిరాజులను డి గ్రూప్ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించి జీవో జారీ అయిన ఇప్పటివరకు అమలు కాలేకపోయిందన్నారు. ముదిరాజు నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిసి కమిషన్ లో పెండింగ్ రిపోర్టును సుప్రీంకోర్టుకు పంపితే యావత్ రాష్ట్ర ముదిరాజులు మీకు అండగా ఉంటారన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో ముదిరాజ్ సామూహిక భవన నిర్మాణాలు చేపట్టాలి, చేపల వృత్తి చేస్తున్న మత్స్యకారులకు వయసుతో నిమిత్తం లేకుండా పెన్షన్లు మంజూరు చేయాలి, గృహలక్ష్మి పథకంలో నిరుపేద ముదిరాజులకు ప్రత్యేకంగా కేటాయించాలి, నిరుపేదలకు భూములు పంచాలి, వారికి రైతు బీమా వర్తింపజేయాలి. ప్రతి మండల కేంద్రంలో ముదిరాజ్ జర్నలిస్టులకు ఇళ్ల సలాలు మంజూరు చేయాలి. అర్హత ఉండి సామాజిక సేవలో ఉన్న రాజకీయ అనుమవాగ్నియులకు శాసనసభలో శాసనమండలిలో కార్పొరేషన్ స్థాయిలో పదవులను ఇవ్వాలని ఆయన కోరారు. ముదిరాజ్ కులస్తులు ఏమైనా సలహాలు సూచనల కోసం 8247262870 నంబర్కు కాల్ చేయాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జులై నెల జీతం ఇప్పటి వరకూ ఇవ్వక పోవడం సరైంది కాదని, ప్రతి నెలా రూ.వెయ్యి కట్ చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఈఎస్ఐ ,పిఎఫ్ సమస్యను పరిష్కరించాలని ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. శనివారం కార్మికులతో కలిసి సూపరింటెండెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ ప్రతినెలా జీతాలు ఇవ్వాల్సి ఉన్నా కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. కాంట్రాక్టర్ ఇవ్వకుండా, వెయ్యి రూపాయలు కట్ చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాలు, ఈ ఎస్ ఐ పి ఎఫ్ తదితర సమస్యలున్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బండి సుధాకర్,ఏలీషా, తదితరులు ఉన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. శనివారం బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి ఎలక్ట్రికల్, హార్డ్ వేర్ షాపును ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిర్వాహకులు ఆయను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్మాయిపేటలో 'ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ'



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో శనివారం మండల ఐకెపి ఆధ్వర్యంలో ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ అనే కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఆడపిల్లలు పుట్టిన తల్లులకు మండల ఐకెపి కోఆర్డినేటర్ మాణిక్యం ఆధ్వర్యంలో మహిళా అధికారులు బట్టలు పెట్టి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పాపయ్య, సీసీ శంకర్, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరి తాళ్లు మెడలో వేసుకుని ఏఎన్ఎంల నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండో ఏఎస్ఎంల సమ్మె 11వ రోజు చేరింది. మెడకు ఉరి తాళ్ల వేసుకొని శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ సెకండ్ ఏఎస్ఎంలను కెసిఆర్ ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలవాలని లేని ఎడల ఆత్మ బలిదానాల రాష్ట్రంగా మారుతుందని కెసిఆర్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు అధ్యక్షులుగా నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వ నీ ఆస్తుల అడగట్లేదు భూములు అడగట్లేదు రెగ్యులర్ చేయమని మాత్రమే అడుగుతున్నామని అని అన్నారు. కాలయాపన చేయకుండా తక్షణమే చర్చలు జరపాలినీ అని అన్నారు. నోటిఫికేషన్ రద్దు చేసి ఏఎస్ఎం లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్యామల, బి. లక్ష్మి, బాలమణి, పుష్పలత, స్వప్న లక్ష్మి, వనిత, రోజా, మేఘన తదితరులు పాల్గొన్నారు.

కంబాలపల్లిలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండలం కంబాలపల్లిలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాజీ సైనికుడు జాం మల్లయ్య, కార్యదర్శులుగా ఇందూరి రాజు, ఇందూరి కృష్ణ, సహాయ కార్యదర్శులుగా ఇందూరి రమేష్, తలారి సాయిరాజు, కోశాధికారిగా జాం సుభాష్, ఉపాధ్యక్షులుగా ఇందూరి నర్సింహులు, జాం మోహన్ బాబు, జాం పరుశరాం, తలారి భరత్, పసుల మాణిక్యం, ఇందూరి ప్రవీణ్, ముఖ్య సలహాదారులుగా పెద్దగొల్ల శ్రీహరి, ఇందూరి శేఖర్, తలారి భూషణం, గంగారం యాదయ్య, ఇందూరి రాములు, పసుల ప్రభు, ఇందూరి వీరయ్య, జాం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.. తరువాత కమిటీ భవనం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ గా వెళ్ళి సర్పంచ్ శ్రీహరి తో కలిసి విగ్రహానికి పూలమాల వేసి, టపాకాయాలు కాల్చి, కొత్త అధ్యక్షులను శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుభాష్, వార్డుమెంబర్లు కృష్ణ, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానికులకే కేటాయించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎమ్మెల్యే టికెట్ కోసం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ శాఖ వైస్ చైర్మన్ కమ్మల్ భీమయ్య దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. శనివారం గాంధీ భవన్ లో భీమయ్య దరఖాస్తు చేసుకున్నారు. మొదటి నుండి కాంగ్రెస్ లో పని చేస్తున్న తనకు హై కమాండ్ టికెట్ కేటాయిస్తే పోటీకి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించాలని కోరారు. పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని వివరించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని స్పష్టం చేసారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ ప్రీతం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన తండావాసులు



నవతెలంగాణ-టేక్మాల్

మీ తోడుంటూ నీడగా మీ వెంట నడుస్తామంటూ మండల పరిధిలోని షాబాద్ తాండ పరిధిలోని గిరిజన తండా వాసులు పెద్ద ఎత్తున అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి దాదాపు 50 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సీఎం కేసీఆర్ చేస్తున్న ప్రజా రంజక పాలన చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రెండవ సారి కూడా భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో కలిసిన వారిలో నాను నాయక్ వార్డు మెంబర్ సీతా నాయక్,దేవుల నాయక్, రామావత్,దుర్గి నునావత్,గోపాల్,మాలోతు లక్ష్మణ్,నావత్ లక్ష్మణ్,రమావత్ కిషన్ను, నావత్ బద్రి, నునావత్ సూర్య తులసీరామ్ అప్సర్, బాబు,రామావత్ నితిన్, రామావత్ రాంసింగ్, చందర్, నగేష్, జయరాం,అశోక్,పవన్, మాలో శంకర్,విస్లావత్ కాలియా,విస్లావత్ బాబ,భీమ్లా మూడవది అశోక్,విస్లావత్ బిమ్లా,మూడవ నరేష్, మోహన్, శంకర్, రాజు, వెంకట్, గోపాల్, మూడవది రాజు,విస్లావత్,గోపాల్, ఇస్లావత్,నామ బాబురావు, విస్లావత్ రవి ఇస్లావత్, రామారావు పెంట్యా ఇస్లావత్ రమేష్ విస్లావత్ చంద్రులు ఉన్నారు. కార్యక్రమంలో టేక్మాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సర్దార్,సర్పంచ్ మహేందర్,మాజీ ఎంపిటిసి సర్వన్, కిషన్,గణేశ్,రాథోడ్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు కేసీఆర్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-నార్సింగి

రామాయంపేట మండల పరిసర ప్రాంత ప్రజల చిరకాల వాంఛను తీరుస్తూ 23న మెదక్ లో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు. గురువారం నూతనంగా రామాయంపేట, పటాన్ చెరులను రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ జీ.ఓ జారీ చేశారు. ఈ సందర్భంగా నార్సింగి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రామాయంపేట, పటాన్ చెరుల రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రామాయంపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజల చిరకాల కోరికను తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నార్సింగి మండలాన్ని తూప్రాన్ నుంచి మండలానికి దగ్గరగా ఉన్న రామాయంపేట డివిజన్‌లో కలపడం వల్ల రెవెన్యూ పనులు సులువుగా జరుగుతాయన్నారు. పరిపాలన సౌలభ్యం కొరకు చిన్న మండలాలను, రెవెన్యూ డివిజన్ లను ఏర్పాటు చేయడం కేసీఆర్ పరిపాలనా దక్షతకు నిదర్శనమన్నారు. మండలంలోని కాస్లాపూర్ గ్రామం మండల పరంగా నార్సింగిలో ఉండి, రెవెన్యూ పరంగా చిన్న శంకరం పెట్ మండలంలో కొనసాగుతుందని, దానిని మార్చి రెవెన్యూ పరంగా కూడా నార్సింగిలో కలపాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ మెజారిటీతో ఏర్పాటు కావడం ఖాయమన్నారు. ఈ ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మిధునపు యాదగిరి, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా సురేష్ కుమార్



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల నూతన తహసీల్దార్‌గా లింగాల సురేష్ కుమార్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

దేశంలో చిచ్చు పెడుతున్న బీజేపీ



నవతెలంగాణ-నార్సింగి : బీజేపీ పాలిత రాష్ట్రాల లో ప్రార్ధన మందిరాలను కూల్చివేస్తూ మతాల మధ్యలో చిచ్చులు పెడు తుంటే, తెలంగాణలో కేసీఆర్ సెక్రటే రియట్‌లో ప్రార్థన మందిరాలను నిర్మించి ప్రారంభించడం గొప్ప శుభ పరిణామం అని నర్సంపల్లి గ్రామ 4వ వార్డు సభ్యుడు కాట్రియాల నాగరాజు అన్నారు. అన్ని మతాలను గౌరవించే గంగా-జమునీ ప్రభుత్వం బీఆర్.ఎస్ ప్రభుత్వమని, ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకొని తెలంగాణలో ఇదే వాతావరణాన్ని కొనసాగించాలన్నారు. అన్ని మతాలను గౌరవించే సంప్రదాయం కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మాత్రమే దక్కుతుందన్నారు.

వెలుగును ప్రసాదించిన మాతృమూర్తి మదర్ థెరిసా



నవతెలంగాణ-జహీరాబాద్

మానవతా వాది, పేద ప్రజల పెన్నిధి భారతరత్న కీర్తి పురస్కారం అందుకున్న దయామయి మదర్ థెరిసా అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అబ్రహం మాదిగ అన్నారు. శనివారం 113వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎమ్మార్పియస్ కార్యాలయంలో నివాళులర్పించారు. ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అబ్రహాం మాదిగ మాట్లాడుతూ తన సేవ కార్యక్రమాల ద్వారా ఎందరో అభాగ్యుల జీవితాలకు ఒక వెలుగును ప్రసాదించిన మాతృమూర్తి మధర్ థెరీసా అన్నారు. తాను చేసిన అనేక సేవ కార్యక్రమాలు ఈనాటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. నమ్ముకున్న సేవ కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉల్లాస్,కిట్టు,సురేష్,సుందర్, రాజ్,రజిని,జనార్ధన్ లు పాల్గొన్నారు.

మహంకాళి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఆహ్వానం పత్రిక విడుదల

నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మహంకాళి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ దేవాలయ ప్రాంగణం లో ఆవిష్కరించారు. మంచి కట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవాలయ పున ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. బోనాల కార్యక్రమాన్ని మహంకాళి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహంకాళి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవాలయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిష్ రాజు, రవి, సత్తయ్య, సిద్ధిరాములు, రవి, పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరకులు పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి గ్రామం 14వ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్ మండల కేంద్రంలోని వృద్ధులకు బియ్యం తో పాటు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో మనుషులు ఒకరిపై ఆధార పడాల్సి వస్తుందని, వృద్ధాప్యం అనివార్యమని, అలాంటి అవసర సమయంలో వారికి అందరు తోడుగా ఉండాలన్నారు. వృద్ధులకు తన వంతుగా చిన్న సహాయం అందజేసానని, ఇలా సహాయం చేయడం తనకు చాలా తృప్తిని, సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇక ముందు కూడా అవసరమైన వారికి తన వంతు సహాయం తప్పకుండా అందిస్తానని జీవన్ తెలిపారు.

సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శనివారం గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి, వికలాంగులు మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల మండల అధ్యక్షుడు కొమ్మాట రామస్వామి మాట్లాడుతూ రూ.3016 ఉన్న పింఛన్‌ను రూ.4016 పెంచిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, బజారు చంద్ర గౌడ్, దేవగౌని రాములు, కానుగంటి సరవ్వ, బండారి యాదగిరి కంది ముత్తయ్య బండారి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

తహసీల్దార్ వినతిపత్రం అందజేసిన ఆశాలు

నవతెలంగాణ-తొగుట

పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రూ.18 వేలు ఫిక్స్ డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు..32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని కోరారు..టీబీ, లెప్రసి,కంటి వెలుగు సంబంధించిన తదితర పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. .లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆశాలకు సంబంధంలేని అధనపు పనులను రద్దు చేయాలని, 2021 సంవ త్సరంలో ఆరు నెలలు పెండింగ్లో ఉన్న పిఆర్సి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.ఆశాలకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, నవీన, నసీమ, కనకవ్వ ఉమ, సౌందర్య, కృష్ణవేణి, శారదా, సునంద, భాగ్యలక్ష్మి, పద్మ, వినోద, మంజుల, యాదమ్మ, లావణ్య, కవిత, స్వేచ్ఛ, పుష్పలత, మహేశ్వరి, జ్యోతి, భాగ్యలక్ష్మి, స్వరూప, కవిత, స్వరూప పాల్గొన్నారు.



ఓటర్ నమోదును పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామమైన కాజిపల్లి లో శనివారం జిన్నారం మండల తాసిల్దార్ రవికుమార్, ఆర్ ఐ జయప్రకాష్ బృందం ఓటరు నమోదు ప్రక్రియ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. సమన్వయంతో ఓటర్ నమోదు ప్రక్రియలో బి ఎల్ ఓ పనితీరు ఉండాలన్నారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-జోగిపేట

సామాజిక కార్యకర్త మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని శనివారం జోగిపేట ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక పాఠశాల నుంచి ర్యాలీగా వచ్చిన విద్యార్థులు ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ తెరిసా లో స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటామని వారు తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్ధార్థ్, పీఈటి నరసింహులు, విద్యార్థులు సాత్విక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.